hours' debate according to your own ruling Otherwise you have now to say that you are not prepared for a debate The only thing is, you have to rule out what the Minister has said, because no personal allegations were made against him When the Minister concerned is not prepared to reply or could not reply why did not the Chief Minister defend the concerned Minister It is probably because of your ruling that we can hear him When the whole debate has been closed in that way, either you should allow a debate or you have to rule out that the Minister cannot give a personal explanation now There is no alternative except this

*శ్రీ కొండా లక్ష్మణబాపూజీ అధ్యక్షా, ఈ allegations అనేవి మినిష్టరుగా as a Ministerగా చేయబడినవని నాయకులు అంటున్నారు అవేకాదు Deputy Speaker గా ఉన్నప్పుడుకూడ పొరపాట్లు చేసినట్లు as a President of the Apex Weavers, Co operative Society (Hyderabad) తప్పులు చేసారనే యాలిగేషన్సు Federation of Industrial Co operatives, Honorary Secretaryగా ఉండి అందులో తప్పులు చేసినాననే యాలిగేషన్సు in so many capacities నేను పొరపాట్లు చేసినాననే యాలిగేషన్సు దానిలో as a Ministerగా కూడ చేస్తున్నాననే యాలిగేషన్సు యీ విధంగా ఒ టికాన్స్, బహుళా మొత్తము నాజీవితానికి సంబంధించిన అంతచరిత్ర చెప్పే ప్రయత్నం చేయటం జరిగింది అందుకని పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్‌కు సంబంధించికూడ సీరియస్‌గా ఉద్భవించిందని మనవి చేస్తున్నాను

*శ్రీ జి లచ్చన్న నాదియొక మనవి గౌ॥ ఆర్; యల్ యస్ దొరగారు చెబుతూ దానిని యిక్కడ మంత్రిగారు సమాధానం చెప్పాలాని శాసనసభ చర్చించాలా అనేపాయింటుమీద వారి పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ త్రింది పోవాలనే భావము వ్యక్తపరిచారు అయితే యిది ఎవరో చెప్పిందికాదు శాసనసభలో ఒక గౌ సభ్యుడు మంత్రిగారినిగురించి, గౌ మంత్రిగారే చెప్పినట్లుగా, వారిపూర్వచరిత్ర అంతా తప్పులు తడకలుగా ఉన్నదని నిరూపిస్తూ అటువంటివ్యక్తి మంత్రిగా ఉండటంతప్పు అనలు మంత్రిగా

re Allegations made by Sri Pragada Kotaiah M L A against Sri Konda Lakshman Bapuji Minister for Small Scale Industries Excise and Prohibition

ఉండికూడ తప్పులు చేస్తున్నారు యిది సామాన్యమైన తప్పులుకావు, ఆర్థిక విషయాలకు సంబంధించి లక్షలకొలది డబ్బు, ప్రజల బ్బు, దుర్వినియోగం అవుతున్నదని నిందారోపణ, ఈ నిందారోపణగురించి శాసనసభ నిజం తెలుసుకొనవలసిన సందర్భం ఉన్నదా లేదా, అనేది తమరు భావించవలసిన సమస్యగా యిందులో ఉన్నది ప్రతిపక్షనాయకులు చెప్పినట్లు—టెక్నికల్‌గా అరోపిన సభ్యులందరు తమ తమ భావాలను వ్యక్తీకరచుటకు మరొకసారి దీనినిగురించి చర్చించవచ్చునని తమరుచెప్పినందువల్ల పోయిన అవకాశమే కాకుండ యిది సీరియస్ మేటర్ ఇది సామాన్యంగా ఒకవ్యక్తి యింకొకవ్యక్తిని నిందించిన వ్యవహారంకాదు ఆయన పూర్వచరిత్ర యిటువంటిది యిటువంటివారు మంత్రిగా ఉండటానికి అనర్హులు అసలు మంత్రిగా ఉంటూ దుర్మార్గాలు చేస్తున్నారు, అందుచేత యిది చాల గర్హ్యమైన విషయముగా ఏక గొ సభ్యుడు శాసనసభలో చెబితే మిగత శాసనసభ్యులు దీనియొక్క యదార్థాన్ని తెలుసుకొనుటకు అవకాశం యివ్వా లనేవా ం ఎ పార్లమెంటరీ సాంప్రదాయంలో ఎరిగించినా కనీసధర్మం అవుతుందని మాత్రం నేను మనవిచేస్తున్నాను

*శ్రీ ప్రగడ కోటయ్య అధ్యక్షా, చిన్నపరిశ్రమల మంత్రిగారిమీద వ్యక్తిగతంగా చేసిన అరోపణలుకాదు ఇవి ఎదో ఆ సంఘానికి సంబంధించిందని, యీసంఘానికి సంబంధించిందని కాదు వారు పెత్తనముచేసిన కాలములో అనేక లోపాలు ఉన్నవి ఈ లోపాలన్నింటిని యిప్పుడు ఆశాఖకు అధిపతిగాఉండి హుష్ప్ (hush up) చేస్తున్నా రని నేను చేసినటువంటి ఆరోపణ నా ప్రధాన ఆరోపణ ఎమంటే-వారు ఎప్పుడో చిన్న నాడు ఆ సంఘంలో లోపములుచేశారని కాదు కాని ఆ సంఘంలోఉండి చేసిన లోపాలు 1958, 59, 60 సంవత్సరాలలో ఎత్తి చూపబడినప్పుడు, ఆయన డిప్యూటీ స్పీకరుగా ఉండిగాని, లేక తరువాత మంత్రిగా ఉండిగాని, ప్రభుత్వం వాటిపైన ఏ విధమైన చర్య తీసుకొనకుండ హుష్ప్ (hush up) చేస్తున్నారు, అందువల్ల ఆ శాఖకు ఆయన అధిపతిగా ఉండటానికి వీలులేదు అనే విషయం నేను యీ విషయాన్ని ముఖ్యమంత్రిగారికి అనేకసార్లు స్పష్టంగా నివేదించాను కాని న్యాయం జరగలేదు న్యాయం జరగని సందర్భములో తప్పనిసరిగా మీముందు పెట్టినప్పుడు న్యాయం జరుగుతుందనే విశ్వాసముతో చేశాను అనవసరంగా లెక్కలేని ఆరోపణలు చేయటం అనేదికాకుండ వారికాలంలో డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు ఏ ఎ సందర్భాలలో ఏమిచెప్పారో అవేకాక్కడ డాక్యుమెంట్సుగా ప్రజెంట్ చేశాను తప్ప-వారు చేసిన ఆరోపణలలో ప్రగడ కోటయ్య స్వయముగా చెప్పిన ఒక్కవాక్యము లేదు అనే విషయంమాత్రం మనవిచేస్తున్నాను మీరు ఎలాంటి నిర్ణయంచేసినా శిరసావహించటానికి నాకు అభ్యంతరంలేదు

re Allegations made by Sri Pragada Kotaiah, M L A against Sri Konda Lakshman Bapuji, Minister for Small Scale Industries, Excise and Prohibition

మిస్టర్ స్పీకర్ శ్రీ కృష్ణావతారంగారు ఏమి చెబుతారు?

శ్రీ యస్ వి కృష్ణావతారం అధ్యక్షా పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇస్తే ఎలిపోతుందని చెప్పారు నా ఉద్దేశంకూడ రూల్సుప్రకారం, పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇస్తే సరిపోతుంది ఒకవేళ తమరు సెలవిచ్చినట్లుగా సబ్‌స్టాన్‌టివ్ సెన్సర్ మోషన్ ఒక మినిస్టరుమీద ఇస్తే యీ యాలిగేషన్సు అన్నీ ఫుల్ డ్రెస్డ్ డిబేట్‌లో తీసుకురావచ్చునుగాని, వేరే ఆరగంట డిస్కషన్‌గాని, గంట డిస్కషన్‌లోగాని ఇతర సబ్ జెక్ట్సు డీల్ చేసినట్లు తీసుకురాటానికి ప్రొసీజరుప్రకారం వీలులేదు చాలా పెద్ద పెద్ద ఆరోపణలు చేయబడినవని అచ్చన్నగారు, సుందరయ్యగారు చెప్పారు దానికి ప్రొసీజరు ఉన్నది సెన్సర్ మోషన్ తీసుకురావచ్చును

మిస్టర్ స్పీకర్ ప్రగడ కోటయ్యగారు చెప్పినదానికి ఏమి చెబుతారు?

శ్రీ యస్ వి కృష్ణావతారం సెన్సర్ మోషన్ తీసుకురావాలి వేను ఇంకొకటి మనవిచేస్తాను ఒకవేళ ఇది డిస్కషన్‌లోకి తీసుకురావలసివస్తే అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి డిస్క్రిమినేషన్సు ఏమిచేశారో, తెలంగాణాకు ఎక్కువ అల్లాట్ చేశారు, ప్రపోర్షనల్‌గా ఆంధ్రకు అల్లాట్ చేయలేదు అన్నారు, వాటినిగురించి మూమూలు డిస్కషన్‌లోకి డిస్కస్ చేయటానికి అవకాశం ఉందిగాని, మినిస్టరుమీద ఆరోపణలక్రింది డిస్కస్ చేయాలంటే సెన్సర్ మోషన్‌క్రింద రావాలి మామూలు డిస్కషన్‌లో, ఇప్పుడు సామర్లకోట మునిసిపాలిటీని ఎందుకు సూపర్‌సీడ్ చేశారంటే, దానికి సమాధానం చెప్పారు

మిస్టర్ స్పీకర్ కోటయ్యగారు చెప్పినది దేనిక్రిందకు వస్తుంది?

శ్రీ యస్ వి కృష్ణావతారం కోటయ్యగారు చెప్పినది దేనిక్రిందకీ వస్తున్నట్లులేదు ఆయన మంత్రిగారు పోర్టుఫోలియోను వదులుకోవాలి అని సెన్సర్ చేస్తున్నట్లయినది

మిస్టర్ స్పీకర్ అదే, కూర్చోండి శ్రీ రామకృష్ణరాజుగారు ఏమి సలహా యిస్తారు?

శ్రీ ఆర్ వి రామకృష్ణరాజు నాకు తోచినంతవరకు ఎవరి హక్కులు వారు కాపాడుకోవలసినదే మీరు వేరేదినం ఇస్తామని చెప్పినపుడు సుందరయ్యగారు అప్పుడే

యావిధంగా చెప్పవుండవలసినది-"అది కాదండి మీరు వాయిదా వేయడానికి వీలు లేదు వారికి ఇప్పుడే సమాధానం చెప్పనివ్వండి, మేమంతా మాట్లాడతాము" అనిచెప్ప వుండవలసింది వేరేవాయిదా వేయటానికి మీకు అధికారము ఉన్నదా అన్నది నా సందేహము పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ అదినమే చెప్పాలని ఎక్కడ వున్నది? పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఎప్పుడైనా చెప్పవచ్చును మీరు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్‌కు టైమ్ ఇస్తేఇవ్వాలిగాని టిబేట్‌కు టైమ్‌కాదు సెన్సర్ మోషన్ ఎవరైనా తేవచ్చును తేనిండి సెన్సర్ మోషన్ కేరళలో తెస్తే ఏమయింది? ఒక్క మినిస్టర్ మీద సెన్సర్ మెషన్ రాకూడదు వస్తే అందరి మినిస్టర్స్‌మీద రావాలి అన్నారు తర్వాత, అక్కడ అందరి మినిస్టర్స్‌మీద సెన్సర్ మోషన్ ఇచ్చారు దానిమీద చర్చ జరిగింది అది ఓడిపోయింది కాబట్టి సెన్సర్ మోషన్ వచ్చినప్పుడు మీరు సెలవిచ్చినట్లు, దానినిగురించి ఆలోచించవచ్చును అదిఒక మినిస్టర్ మీద ఇవ్వాలా, మొత్తము కేబినెట్‌మీద ఇవ్వవలెనా అన్నదికూడ తర్వాత విచారించుకోవచ్చును ఇప్పుడువారికి (ప్రతివక్షంవారికి) మాట్లాడడానికి ఛాన్సుపోయిం దనటం సమంజసంకాదు

మిస్టర్ స్పీకర్ మీకుకూడ మాట్లాడటానికి అవకాశం యిస్తాను-అది ఇది వరకు వారితో అన్నాను

శ్రీ ఆర్ బి రామకృష్ణరాజు మీకు అధికారంవుంటే ఇవ్వండి మీకు అధికారం లేదని నాయొక్క అభిప్రాయము

శ్రీ కె యల్ నరసింహారావు అధ్యక్షా, ఈ హౌసులో మీకు అధికారం లేనిదంటూ ఏదిలేదు అవసరమైతే రూల్సును సస్పెండుచేసికూడ మీరు అన్నమాట నిల బెట్టుకొనే అవకాశం పూర్తిగా మీచేతిలో ఉన్నది

మిస్టర్ స్పీకర్ నేనుకూడ ఒప్పుకుంటున్నాను ఇప్పుడు ఇక్కడ మూడు విషయాలున్నాయి ఒకటి—పర్సనల్ ఎక్స్‌ప్లెనేషన్, మంత్రిగారు చెబుతారు వేరే క్లియి చెప్పకూడదు రెండు సెన్సర్ కాకుండా రూలు 70 క్రింద ఇలా ఉన్నది

"Any member desirous of raising discussion on a matter of urgent public importance may give notice in writing to the Secretary specifying clearly and precisely the matter to be raised"

దానిక్రింద తీసుకోవచ్చును తీసుకోకూడదని ఎక్కడ ఉన్నదో

re Allegations made by Sri Prasada Kotaiah, M L A against Sri Konda Lakshman Bapuji Minister for Small Scale Industries Excise and Prohibition

I can give మూడవది - మినిష్టర్‌నుంది నోకాన్‌ఫిడెన్స్ మోషన్ ఇవ్వవచ్చును – ఎ ఆర్డినెంట్ మోషన్ ఇవ్వవచ్చును రూలు 70 క్రింద డిస్కషన్‌కు ఇవ్వవచ్చు)

* *Sri R Lakshminarasimham Dora* There is a specific provision in Chapter XII You have got the residuary powers where you have no power under the other rules

Mr Speaker A motion expressing want of confidence in the Council of Ministers can be made under rule 75, the Member taking the leave If the Speaker is of opinion that the motion is in order he shall read the motion to the Assembly The Speaker may allot a day or part of a day for the discussion of the motion In that form it can be made Nothing comes in the way

'Want of confidence in the Ministry అంటే వీల censure for a particular act against a Minister పెట్టవచ్చునా? లేదా? 'Mere censure against a particular Minister for a particular అనేటటువంటిది ఉన్నదా? లేదా?

Sri S K V Krishnavatharam We do not have any motion now We can consider it when it arises Just I am trying to help the Speaker

Mr Speaker Thank you for trying to help me I do not want your help

'Vote of confidence' పెడతారా 'Censure పెడతారా? అది మీ ఇష్టం నిర్ణయం వచ్చినతరువాత నేను కన్‌సిడర్ చేస్తాను

శ్రీ ఎ సుందరయ్య ఆఫారమ్ మేం ఎందుకు పెట్టాం అనుకుంటున్నారు If the Government is anxious that a motion of

మిస్టర్ స్పీకర్ వాళ్ళ ఎంక్వైటీ కాదండి It is my anxiety to put it in a proper form I have nothing either with you or with them

నేను ఎమి చేయాలన్నది నాప్రశ్న ఇది ఎట్లాలుస్తుంది?

శ్రీ పి సుందరయ్య నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ పైన చేస్తున్నాను

This does not come under personal explanation on the motion of thanks to the Governor s address

Mr Speaker I am not agreeing with you, because I have already allowed him and I am allowing him

శ్రీ పి సుందరయ్య ఆరోజు మంత్రిగారు పర్సనల్ ఎక్స్‌ప్లెనేషన్‌కు కోరలేదండి

On that day the Minister said that a serious allegation was made against him and that he wanted to give a reply or make a statement Any member can get up and say on a matter of personal explanation, if there are any serious allegations made against another

మిస్టర్ స్పీకర్ అదే పర్సనల్ ఎక్స్‌ప్లెనేషన్

శ్రీ ఎ సుందరయ్య వాట్ పర్సనల్ ఎక్స్‌ప్లెనేషన్ అనలేదు మినిస్టర్‌గారు లేచి నాడిపార్ట్‌మెంటుకు సంబంధించి, వీరున్నగురించి సీరియస్ ఎలిగేషన్స్ చేశారు కాబట్టి వాటికి జవాబుగా

మిస్టర్ స్పీకర్ అదే పర్సనల్ ఎక్స్‌ప్లెనేషన్ He may produce his own documents as a counter దాంట్లో తప్పులేదు A member,

may, with the permission of the Speaker make a personal explanation The Speaker may give him time to do so Do you want a discussion under Rule 70?

Sri P Sundarayya Yes, I want a discussion under Rule 70

శ్రీ జి లచ్చన్న అధ్యక్షా, మంత్రిగారిపైన వ్యక్తిగతమైన విమర్శారోపణ చేయబడినట్లు మీరు భావిస్తున్నారా?

మిస్టర్ స్పీకర్ ఎట్లాయినా ఒకటే మంత్రులను వెళ్ళగొట్టటం అన్నది మీ క్వశ్చన్ కాని నాదికాదు ఒక మంత్రిగురించి చెప్పినా ఒకటే మామూలుమెంబర్ గురించిచెప్పినా ఒకటే I have nothing to do Member is a Member whether he is a Minister or not

శ్రీ జి లచ్చన్న అధ్యక్షా ఒకమనవి ఎవరైనా ఒకసభ్యుడు ఒకసమస్యను తమముందు ఒకప్రొపర్ ఫారమ్‌లో రూల్సు తెలియక పెట్టకపోవచ్చునమకోండి అయితే దానిని ఏ ఫారమ్‌లో తీసుకొని చర్చించాలి అన్నది ఆలోచించి దానిని సరైనఛానల్‌లో పెట్టే అధికారం తమకు ఉన్నది మేము ఆ ఫారమ్‌లో వ్రాయలేదన్న కారణంవల్ల అది పోవలసిన అగత్యములేదు అయితే మంత్రిగారిపైన చేయబడింది వ్యక్తిగతమైన ఆరోపణగా ఉంటె వారు పర్సనల్ ఎక్స్‌ప్లెనేషన్ ఇస్తే సరిపోతుంది కాని పరిపాలవలో తన యొక్క అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారనేది వారిపైన వచ్చిన ఎలిగేషన్ పరిపాలనా విధానంమిద వచ్చినటువంటి ఎలిగేషను పర్సనల్ ఎక్స్‌ప్లెనేషన్ అనే చిన్న సమస్యక్రింద దించేయటం సమంజసంగా ఉండదు

Mr Speaker I am going to consider that So far as this is concerned, it comes under personal explanation But because it is a serious matter it gives ground for your discussion under Rule 70

సీరియస్ విషయంగనుక రూల్ 70 క్రింద డిస్కషన్సుకు గ్రౌండు యివ్వవచ్చు Any member desirous of raising discussion on a matter of

re Allegations made by Sri Pragada Kotaiah M L A against Sri Konda Lakshman Bapuji Minister for Small Scale Industries Excise and Prohibition

urgent public importanceఅనే దాన్నిక్రింద యిచ్చినా ఇది ఒక కారణం అవు తుంది ఎందుకంటే-ఇటువంటి పనిచేశారు యీవిధంగా వుంది ' అనేది వస్తుంది

శ్రీ ఆర్ బి రామకృష్ణరాజు రూలు 70 క్రిందకురాదు అసలు రూలు 70 క్రిందకు వస్తుందా రాదా అనేదానిపై డిస్కషన్ కు పెట్టండి

మిస్టర్ స్పీకర్ వారు అనేది specific provision against all the Ministers అది రూలు 70కి సంబంధించి then it comes under the discretion of the Speaker So I am going to take the personal explanation first, and then if they move a motion under Rule 70, I shall consider We shall see First the hon Minister can make a personal explanation No reply can be given by the member after the personal explanation I can give time for the hon Minister for personal explanation I have a right to give it under the Rules కనుక మీరు పెర్సనల్ ఎక్స్ప్లెనేషన్ రేపు యిస్తారా?

శ్రీ కొండా లక్ష్మన్బాపూజీ వారు 7 లేక 8 అన్నారు వాటికి సంబంధించిన పేపర్లు నాడా నాకు యీవేళే వచ్చాయి ఆరికార్డు తెప్పించా

Mr Speaker When is the Hon Minister going to make a personal explanation?

శ్రీ కొండా లక్ష్మన్బాపూజీ కనీసం మూడుదినాలు కావాలి ఎందుకంటె ట్రాన్సులేషెడ్ కాపీను అందరికీ అందజేయడానికి

మిస్టర్ స్పీకర్ నేను చాలారోజులు యిచ్చానే

శ్రీ కొండా లక్ష్మన్బాపూజీ పేపర్లు నాకు యిప్పుడే వచ్చాయి వారింకా పేపర్లు ఏమైనా పెట్టదలచుకున్నారో ఏమో ఆ విషయంకూడా క్లియర్ చేయించండి

Mr Speaker Then I shall do one thing I shall allow the discussion under Rule 70 అయితే మళ్లీ వేరే పెర్సనల్ ఎక్స్ప్లెనేషన్ అంటూరాదు ఆవేళ వారు చెబుతారు రామకృష్ణరాజుగారు చెప్పండి

శ్రీ ఆర్ బి రామకృష్ణరాజు స్పీకరుకుగాని డెప్యూటీ స్పీకరుకు గాని మినిస్టరును గాని ప్రొసీజర్ను వేరు వేరుగా వున్నాయి Rule 70 is only for a matter of urgent public importance

మిస్టర్ స్పీకర్ రూలు 70 లో ఓటింగు ఁ లేదు

Sri R B Ramakrishna Raju Rule 70 is only for a matter of urgent public importance I am only anxious that some proper precedence must be established So it is not as if I am pleading for Hon Sri Konda Lakhman Bapuji or anybody If you take up such a question at any time, anybody can bring anything against a Minister and discussion shall be held on that So, it is a serious matter and I request the hon Speaker to give as much thought to that matter as to whether such a thing can be allowed

Mr Speaker So you think that a Minister can escape under no confidence motion against all the Ministry

Sri R B Ramakrishna Raju It is not a question of escaping If a Motion of No Confidence is moved and if such a serious allegation is made against a particular Minister, it is open to the Chief Minister to dispense

Mr Speaker Do you admit that even against one Minister something can be said?

Sri R B Ramakrishna Raju Oh Yes A vote of no confidence against the entire Ministry

Mr Speaker It should be in the form of a 'No Confidence' Motion against the whole Ministry, but it is enough if serious allegations are made against a particular Minister, and the Chief Minister has to consider and reorganize or reshuffle his whole Ministry

Sri R B Ramakrishna Raju I will go even to this extent A no confidence motion may fail against the entire Ministry, but it is open to the Chief Minister to demand the resignation of any Minister if charges made against him are proved

Sri R Lakshminarasimham Dora We have accepted the principle of joint responsibility of the Cabinet That should be borne in mind If the Chief Minister condones the mistakes of other Ministers he shall have to take the responsibility for the same Even then it is a no confidence motion against the whole Ministry It is a joint responsibility of the Cabinet In that line of argument, a member must come with a specific motion which must be in writing and which must be supported by one-fifth of the total membership of the Assembly rising in support of that and all the rest of the procedure has to be followed In order to circumvent that procedure, a short cut of Rule 70 is adopted

శ్రీ పి సుందరయ్య అధ్యక్షా, యీ మంత్రిగారు ఉండ కూడదని యీ మంత్రివర్గం ఉండ కూడదనే ఉద్దేశ్యం వారు ఉంటే వో కాన్‌ఫిడెన్సు మోషన్ తీసుకు రావడం కరక్టే కాని, ఒక డిపార్టుమెంటులో కొన్ని అవక తవకలు జరిగినవని, దానిలో మంత్రిగారి బాధ్యత ఉందన్నప్పుడు — ఆ విషయాన్ని ప్రజల దృష్టికి కానన నభ దృష్టికి ప్రభుత్వందృష్టికి తీసుకు రావటానికి చర్చించటానికి వీలులేదు అనేది అర్థం లేని వాదన ఇందులో రెండు సంగతులు వున్నాయి ఒక్క మంత్రి వుండ

కూడదనేది —అది ప్రగడ కోటయ్యగారు చెప్పారు ఒకమంత్రి పుండవలసిన అవసరం లేదు యీ మంత్రి మీద మాకు విశ్వాసం లేదు యీ మంత్రి వర్గంపై మాకు విశ్వాసం లేదనేది ఒక ప్రత్యేకమైన సమస్య మేము ఆ దళకు యింకా పోలేదు కాని యీమంత్రి యాజమాన్యంలో జరిగిన కొన్ని అవకతవకలు పున్నవి వాటిని ప్రజల దృష్టికి శాసన సభ దృష్టికి, ప్రభుత్వందృష్టికి తీసుకు రావటానికి ఒక డిబేటు అవసరం కాని, ఆరకమైన చర్చకు అవకాశం లేదనేది అర్థరహితమైన వాదన రూలు 70 — Matter of urgent public importance కు సంబంధించినది ఒక డిపార్టుమెంటులో చాలా పొరపాట్లు జరిగాయి— వాటిని సరిదిద్దాలి అందుకు ప్రభుత్వం యాక్షను తీసుకోంటుందా అనేది ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడానికి యీవేదికపై మూడు మార్గాలున్నాయి గవర్నరు ఉపన్యాసంపై చర్చలో వారు ఇచ్చిన facts పై ఫోకస్ చేసి చెప్పడం ఒకటి క్వశ్చన్ అవరులో దీనికి చాలా తక్కువ అవకాశం వుంటుంది ఇంక మిగిలింది రూలు 70 క్రింద మోషన్ తీసుకు రావడం, ఇదేమీ కాకుండా —యీ మంత్రిమీదసీరియస్ ఎలిగేషన్స్ వున్నాయి కాబట్టి వారిపై నో కాన్‌ఫిడెన్సు మోషన్ మూవ్ చేస్తేనే గాని అది డిస్కస్ చెయాలి, లేకపోతే లేదు అనేది అర్థం లేని వాదన ఒక మంత్రిపై గాని మంత్రివర్గంపై గాని విశ్వాసం లేదనే విషయం చర్చకు వచ్చినప్పుడు— దానికి సంబంధించిన నైతికమైన బాధ్యత ఆ మంత్రి మీద అమంత్రి వర్గము మీద వుంటుందే

రూలు 70 క్రింద మోషన్‌లో ఓటింగు కూడ లేదు A matter of urgent public importance క్రింద యీవిషయాలను డిస్కస్ చేసి ఆ నైతికమైన బాధ్యతకు ఆ మంత్రిగారిపై గాని మంత్రి వర్గంపై గాని వదిలి వేయడానికిగాను యీప్రొవిజన్ ప్రత్యేకంగా పెట్టడం జరిగింది ఈ మంత్రి గారి మీద సీరియస్ ఎలిగేషన్స్ వున్నప్పుడు వానిని సభావేదిక మీద డిస్కస్ చేయడానికి మేము రూలు70 క్రింద మోషన్ ఇవ్వడం జరిగింది ఈ మంత్రి ఉండకూడదు యీ మంత్రి వర్గం వుండకూడదు — నో కాన్‌ఫిడెన్సు మోషన్ తీసుకు రావలయును — అనేటటువంటి సందర్భము అయితే అది రూలు 70 క్రిందకు రాదు ఒక మంత్రి గారు ముందుగా తీసుకొన వలసిన చర్యలు తీసుకో లేదు ఉదాహరణకు ఒక పడవ ప్రమాదం జరిగిందనుకొండి — మంత్రి ముందు చర్య తీసుకోకుండా నిద్ర పోతున్నారు అనే విమర్శ ఆ మంత్రిపై వస్తుంది । పబ్లిక్ యింపార్టెన్సుకు సంబంధించి యీ విధంగా రూలు 70 క్రింద చర్చించడానికి మాకు సర్వాధికారాలున్నాయి కనుక, దాని క్రింద ఆలా చేయవలసిందిగా నేను కోరుతున్నాను

re Allegations made by Sri Pragada Kotaiah M L A against Sri Konda Lakshman Bapuji Minister for Small Scale Industries Excise and Prohibition

మిష్టర్ స్పీకర్ మంత్రిగారు ఎప్పుడు రిప్లయి యిస్తారు?

శ్రీ కొండా లక్ష్మణబాపూజి మూడు దినాల తరువాత ఎప్పుడైనా పెట్టండి

మిష్టర్ స్పీకర్ నేను 8 వ తారీఖున వుండను 7 వ తేదీన మీ రిప్లయి వుంటుంది తక్కిన విషయాలు కూడా నేను ఆలోచిస్తాను రూలు 70 క్రింద అడ్జర్న్‌మెంటు మోషన్ డిస్కషన్ కొరకు వుంది దీనికి సంబంధించిన ప్రసిడెంటు కూడ నేను చూస్తాను I shall also examine the May's Parliamentary practice etc I shall then come to a conclusion It is a very important matter

శ్రీ కె యల్ నరసింహారావు రూలు 95 క్రింద కూడా ఒక మోషన్ యివ్వడానికి అవకాశం వుంది

Mr Speaker Rule 95 is about 'Discussion' on a matter of public interest by motion It is said there Save in so far as is otherwise provided by the Constitution or by these rules, no discussion of a matter of general public interest shall take place except on a motion made with the consent of the Speaker

ఎందుకంటే — వారు చెప్పిన కారణం ఒకటి వుంది—

"We were deprived of reply during the discussion on the Motion of Thanks to the Governor's Address అప్పుడు కారుచేయవలసి ఉండినది అయితే రిప్లయి చెప్పినంత మాత్రాన అది వేరే సంగతి అది మంత్రివర్గం ఇష్టము ముఖ్యమంత్రి గారి యిష్టం అది నిజమో, ఏమో నాకు సంబంధం లేదు మీకు సంబంధం కావచ్చు

They were deprived of the opportunity of giving some sort of a reply during the discussion on the Motion of Thanks to the Governor's Address అవేవిప్రశ్న అందులన మరలఅవ

కాశం యివ్వమనిఅన్నారు-They are making a Motion under Rule70 or Rule 95 అది కూడా నేను ఆలోచిస్తాను మినిష్టర్ కావడంవలన సో కాల్డ్ మెన్సు మోషన్ తప్ప మినిష్టర్ ఏ అవకతవక చేసినా దీనిపై డిస్కషన్ రావచ్చునా రాకూడదా అనే విషయం—I shall examine the precedents of the Briaish House of Commons and give my ruling on that day i e the 7th of August 1961

శ్రీ కొండా లక్ష్మణబాపూజీ ఎలిగేషన్‌కు సంబంధించిన పేపర్సు అన్నీ వారు యిచ్చారో, ఇంకా వున్నాయో — అది కూడా యిప్పుడు క్లియర్ కావాలి ఇంకా వుంటే, అవి కూడ యిక్కడ పెట్టమనండి, లేకపోతే లేదు

శ్రీ ప్రగడ కోటయ్య నాదగ్గరవున్న ఇన్‌ఫర్మేషన్ హౌస్ ముందు పెట్టాను ఇంకా వస్తే తిరిగి హౌస్ ముందు పెడుతూ వుంటాను

మిస్టర్ స్పీకర్ ఈ మంత్రి వెళ్ళేదాకా (నవ్వులు)

శ్రీ ప్రగడ కోటయ్య అధ్యక్షా వారు మంత్రిగారు కాబట్టి సెక్రటరీకి తాఖీదు యిస్తే కాగితాలన్నీ వరుగెత్తుకు వస్తాయి లేదూ — తనకు సంబంధంవున్నా లేకపోయినా ఒక అధికారిపైలు పెట్టిపోవాలంటే పెట్టిపోతూంటారు అటువంటి అధికార్లు కూడావున్నారు ఈసమావేశంలో నేను నాన్ అఫియల్ మీరు డాక్యుమెంట్సు కావాలి అంటున్నారు సత్యమైన విషయాలు కావాలి అలాంటివి చాలా నిదర్శనలు ఒక్క రోజులో నాలాంటి కాసన సభ్యుడు తీసుకు రావడం చాలా కష్టమైనపని వారు వడవ లేదీ వరకు వ్యవధి కోరారు కాబట్టి యీ లోపల వస్తే మీకు ప్రెజంటు చేస్తాను

మిస్టర్ స్పీకర్ రోజు దాకలు చేస్తాం అంటే ఎలా? మీరు రేపటి లోపల దాకలు చేస్తారా?

శ్రీ ప్రగడ కోటయ్య వస్తే రేపటి లోపలే దాకలు చేస్తాను

శ్రీ కొండ లక్ష్మణ బాపూజీ — అధ్యక్షా వారు చెప్పే థారణి క్రొత్తగా యింకేమైనా వచ్చే వాటి గురించిలా వుంది—నేను చెప్పేది—వారు తమ స్పీచ్‌లో ఏదో ఖోగట్టావుంటే అది నిజమేనని ఉద్దేశంతో ఆ విధంగా చెప్పవుంటారు ఆ ఆధారాలు యిక్కడ పెట్టవలసిందిగా చెబుతున్నాను క్రొత్తగా వచ్చే చరిత్ర గురించికాదు

శ్రీ ప్రగడ కోటయ్య అధ్యక్షా 27 వ తారీఖున ప్రసంగములో నేను ఏ ఆరోపణలు చేసినా, వాటికి సంబంధించిన నిదర్శనలు వున్నప్పుడే సభముందు పెట్టాను తప్ప, లేకపోతే ప్రపంచంలో వున్న యావత్తు గూఢచారాన్ని తీసుకువచ్చి యీ హౌస్‌లో పెట్టాలనే భావం నాకు ఏమీలేదు నాకు లభించినంతవరకు పెట్టాను మిగతాది వాటికి సంబంధించిన ఫైల్సు యిక్కడకు తీసుకువస్తే చెప్పలేని డాక్యుమెంట్సుకు సంబంధించినవి తెలుస్తాయి

మిస్టర్ స్పీకర్ రేపటినుండి యింకా ఏమైనా వుంటే యివ్వండి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య డాక్యుమెంటు–3 అన్నారు ఒకటి రెండు లేవు

మిస్టర్ స్పీకర్ వారు పెట్టినంత వరకు మీకు వస్తాయి రేపటి వరకు పెట్టిస్తాను మంత్రిగారు 7 వ తారీఖున రిప్లయి యిస్తారు నేను తక్కిన విషయాలు ఆలోచిస్తాను

GOVERNMENT BILLS

The Andhra Pradesh (Telangana Area) Tenancy and Agriculture Lands (Validation) Bill 1961

**The Deputy Chief Minister (Sri K V Ranga Reddy).* I beg to move

"That the Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Validation) Bill, 1961 (As reported by the Regional Committee) be read a first time.

Mr Speaker Motion moved

శ్రీ కె వి రంగారెడ్డి ఇది వరకు ఇది అధ్యక్షుని అంగీకారం పొందలేదనే విషయం గౌరవ సభ్యులకు అందరికీ తెలుసు తరువాత యిది ఆర్డినెన్సు ద్వారా అమలు పెట్టబడింది ఆ సమయం అయిపోయింది దీనిని తిరిగి తీసుకు రావలసిన

అవసరం గౌరవ సభ్యులందరికి తెలుసు వారు అనేక సందర్భాల్లో చెప్పారు కూడ కనుక దీనిని ఏకగ్రీవంగా ఆంగీకరించవలసిందిగా కోరుతున్నాను

Mr Speaker The question is

"That the Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Validation) Bill, 1961 (As reported by the Regional Committee) be read a first time

The motion was adopted

Sri K V Ranga Reddy I beg to move

"That the Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Validation) Bill, 1961 (As reported by the Regional Committee) be read a second time "

Mr Speaker Motion moved

శ్రీ ఎ రాజగోపాలనాయుడు అధ్యక్ష నేను amendment propose చేస్తాను

మిస్టర్ స్పీకర్ ఇప్పుడు అమెండుమెంటు లేదు Second reading మీద ఏదైనా చెప్పండి క్లాజువారీ వచ్చినపుడు సవరణ పెట్టవచ్చు

*శ్రీ పి రాజగోపాలనాయుడు 1950 వ సంవత్సరంలో ఒక శాసనం చేయ బడింది శాసనంలోని Chapter VIII Co operative Farms అనివున్నది- స్వతంత్రపార్టీ కో-ఆపరేటివ్ ఫారమ్స్‌ను organise చేయడాన్నే వ్యతిరేకిస్తున్నదని మీకందరకూ తెలుసు ఇంతవరకు కాంగ్రెసువారు co-operative farms ను introduce చేయడంలో ఏమీ నిర్బంధం వుండదని చెప్పారు ఈవాడు రద్దుఅయిన బిల్లును validate చేయమని కోరుతున్నారు

Chapter VIII Co operative Farms

Section 70–"If not less than 2/3 of the total number of land holders in a village or contiguous villages, holding between them not less than 2/3 of the aggregate area comprised in all such holdings below the family holding in the village or contiguous villages, apply jointly to the Collector in the prescribed form for the establishment of a co operative farm the Collector shall by notice require all the landholders holding the remainder of such holdings below the family holding in the village or contiguous villages to show cause why a co operative farm comprising all the lands included in all the holdings below the family holding in the village or contiguous villages be not established and constituted"

Section 71 "The Collector shall in accordance with the prescribed procedure hear the objection or objections of the landholders who may desire to be heard and after hearing them he shall, unless he is satisfied that it is not in the best interests of the persons affected, order that a co operative farm consisting of all the lands comprised in the holdings below the family holding in the village or contiguous villages, be established"

ఈ రెండు సెక్షనులు చూచినట్లయితే యిందులో compulsory provisions వున్నవి (1) 2/3 వంతుల మంది ఒప్పుకొన్నప్పుడు కలెక్టరుగారు మిగతా 3వ భాగం ఎందుకు ఒప్పుకోలేదోనని విచారిస్తారు అయితే వారు యేమి చెప్పినా ఆ 3వ వంతు మందినికూడ యిందులో చేరుమని నిర్బంధించడానికి provision వున్నది ఇక సర్వీసు కో-ఆపరేటివ్ సొసైటీ వున్నది గ్రామంలో వందమంది రైతులు కూలీలు ఉంటారు వారిని కో ఆపరేటివ్ సొసైటీలో చేరుమని చెబుతారు అందులో 99 మంది చేరి ఒకరు చేరకపోవచ్చును అట్లా వుండనిస్తే ఆది voluntary అవుతుంది ఒక్కరికైనా యిష్టం లేనప్పుడు చేరకుండా ఉండడానికి వీలుంటేనే voluntary

అవుతుంది 2/3 వంతులు చేరారు కాబట్టి మిగతా 3 వ భాగంవారుకూడ తప్పని సరిగా చేరి తీరాలి అని కలెక్టరు ఆర్డరు వేసినట్లయితే ఆది నిర్బంధం క్రిందకు వస్తుందో లేదో తమరే ఆలోచించాలి A అనే అతను B అనే అతను యిష్టం వున్నది కాబట్టి చేరారు C కి యిష్టంలేకపోయినా చేరితీరాలంటే అది నిర్బంధం అవుతుందో లేదో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను దీనిని తప్పనిసరిగా ప్రతివారుకూడ వ్యతిరేకించవలసి వున్నది కాంగ్రెసులోనివారుకూడ voluntary co operation అనేదానికే abide అయి వుంటాము అని చెపుతున్నారు కాబట్టి యీనాడు దీనిని వ్యతిరేకించవలసినదని ప్రార్థిస్తున్నాను

Section 75 "Where any landholder who holds a holding below the family holding in a village or contiguous villages in which a co operative farm has been registered, is unwilling to join the farm, he shall on an application made to the Collector in that behalf within 3 days of the grant of the certificate of registration be entitled to be paid such compensation on such principles and in such manner as may be prescribed for his interests in the land mentioned in Section 74 and thereupon all his interests in such land shall stand transferred to or be vested in the co-operative farm and he shall cease to be a member of the farm"

రెవిన్యూగారు ఒక statement చేశారు ఇక్కడ వున్న Co operation Minister గారుకూడ ఒక statement చేశారు రెవిన్యూ మంత్రిగారుకూడ ఒక statement చేశారు Bye laws వున్నాయి Co-operative farming అని joint farming అని వున్నది ఈ Bye laws లో భూమి కావాలంటే మళ్ళీ తీసుకోవచ్చునని వున్నది ఎవరికైనా అందులో వుండటానికి యిష్టంలేకపోతే అప్లికేషను పెట్టుకోవాలి అప్పుడు భూమిమాత్రం రాదు, compensation యిస్తామన్నారు అది యెట్లా యిస్తారో యిందులో వ్రాయలేదు ఎప్పుడో Rulesలో పెడతారట Prescribe చేసిన ప్రకారం compensation తీసుకొని వెళ్ళిపోవాలి అంతేకాని భూమి రాదు Co-operative farmingలో ఎవరికైనా యిష్టం లేనప్పుడు వెళ్ళిపోవడానికి వీలున్నదా? అసలు చేరకముందే భూమిని లాక్కుంటుంటే తిరిగి రావడానికి ఎక్కడ వీలున్నది? చేరాలా వద్దా అనేది individual నిర్ణయించుకో

వాళ్ళు చేరకూడదని నిర్ణయించుకొన్నప్పటికీ భూమి రాదు అందువల్ల యిందులో నిర్బంధం గా చేరాలని ఉన్నది చేరినవారు బయటకు వెళ్ళడానికి యిందులో provision లేదు నిర్బంధంగావున్న దీనిని తెచ్చి validate చేయాలంటే ఎట్లా అంగీకరించాలి? దీనికి రెవిన్యూ మంత్రిగారు జవాబు చెప్పవలసివుంటుంది కాంగ్రెసువారు నాగపూర్ లో చేసిన తీర్మానానికికూడ యీ శాసనం విరుద్ధమైనది దీనిని తెచ్చి మేమేమీ నిర్బంధం చేయకం లేదంటున్నారు Field Labour Co-operative Societies పెట్టాలని నేనంటే స్వర్ణ వేమయ్యగారు Co operative farming పెడతారా లేదా అంటున్నారు మంత్రిగారు హామీ యిచ్చారు బాగానే వున్నది నేనొక instance చెబుతాను స్వర్ణ అనే గ్రామంలో Tenants Co operative Farming Society పెట్టుకోవాలని కోరినప్పుడు, మేము ఆవిధానం మానేశాము Joint Co-operative Farming పెట్టుకోండి అంటున్నారు ఈ విధంగా నిర్బంధం వున్నది Statementsలో చెప్పేది ఒకటిగాను శాసనాలు మరొకటిగాను ఉంటున్నవి శాసనసభలలో నిర్బంధాలు లేవని చెప్పడం సరైనది కాదు కాబట్టి co-operative farmingsకు సంబంధించిన sections అన్నిటినీ తీసేయాలని నేనభిప్రాయ పడుతున్నాను ఆ విధంగా చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను

* శ్రీ కె యల్ నరసింహారావు అధ్యక్ష తెలంగాణా ప్రాంతపు రెవెన్యూ ఆక్టు అధికారుల సంతకంలేని కారణంచేత చెల్లదని ఒక సందర్భంలో హైకోర్టు అంది 1950 నుంచీ తెలంగాణా ప్రాంతంలో రక్షిత కౌలుదార్లుగాను కౌలుదార్లుగాను వచ్చి అనుభవిస్తున్న హక్కులు రద్దయిపోయే ప్రమాదం ఏర్పడింది అంతేకాక మరొక సందర్భంలో తెలంగాణా రెవెన్యూ ఆక్టుక్రింద చేసిన Rules చట్టసమ్మతంగా లేవు అని హైకోర్టు అన్నది ప్రెసిడెంటుగారి సంతకం లేదనే కారణంవల్లగాని దానిక్రింద చేయబడ్డ రూల్సు అందులోని ఒక సెక్షనుకు భిన్నంగా వున్న కారణంవల్లగాని దానిని రద్దుచేస్తూ హైకోర్టు జారీచేసిన ఉత్తరువులను అధిగమించడానికి అధ్యక్షులవారి అంగీకారంతో వచ్చిన ఆర్డినెన్సును మన ముందరకు బిల్లు స్వరూపంలో తెచ్చారు రాజగోపాలనాయుడుగారు తీసుకువస్తున్న వాదం co operative farmingకు సంబంధించినది ఉభయ ప్రాంతాలకు సంబంధించి ఒక సమగ్రమైన కౌలుదారీ చట్టం తేవాలని ప్రభుత్వం ఒక బిల్లు తెచ్చింది అది యిప్పుడు సెలక్టు కమిటీలో వున్నది అది pass అయి Actగా వచ్చినట్లయితే ఇది repeal అయిపోతుందనికూడా ఇందులో స్పష్టంగా ఉన్నది తెలంగాణా ప్రాంతంలో కౌలుదార్లకు యింతవరకు అనుభవిస్తున్న హక్కులు పోయి గ్రామసీమల్లో అల్లకల్లోలాలు ఏర్పడకుండా, వారిని కాపాడడంకోసం యీ చట్టం ఉద్దేశించబడింది ఈ సందర్భంలో దీనికి సవరణ తేవడంకంటే సెలక్టు కమిటీలో వున్నదానిని క్షుణ్ణంగా చర్చించుకోనే అవకాశం వున్నది అది State మొత్తానికి

పంబంధించిన comprehensive Bill ఇది కేవలం హైకోర్టు తీర్పువల్ల వచ్చిన ఆడ్డంకులను తొలగించడానికి మాత్రమే యిది తెచ్చారు కాబట్టి పెద్ద రాద్ధాంతంచేయ కుండ as it isగా దీనిని pass చేయడానికి రాజగోపాల నాయుడుగారు ప్రయత్నిస్తే మెరుగని వారిని ప్రార్థిస్తున్నాను

*శ్రీఎస్ వి కె ప్రసాద్ అధ్యక్షా తెలంగాణా టెనన్సీ చట్టాన్ని ఆలస్యంగా నైనా మంత్రిగారు validate చేస్తూ మొదటి ఆర్డినెన్సుకు తరువాత బిల్లును తీసుకు రావడం మంచిదే కాని తెలంగాణా చట్టానికి సంబంధించిన ఇంకొక ముఖ్యవిషయం ఉంది కౌలు పాణీల రూపంలో ఇక్కడ అనేకమంది రతీత కౌలుదారులు రైతులు కొనుకున్న భూముల విషయంలో వాటి కన్నింటికి పట్టా హక్కు వస్తుందని 1956 కు పూర్వం ఉన్న ప్రభుత్వం కొన్ని నియమాలను ప్రవేశపెట్టింది ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత ఆ నియమాలు చెల్లవని వారికి ఏరకమైన హక్కు రాలేదని వారి పేర్లు కొట్టి వేసి వెనుక ఉన్న పట్టాదారుల పేర్లే చేర్చాలని కళా వెంకటరావుగారు రివెన్యూ మంత్రిగా ఉన్నపుడు కొన్ని సర్క్యులర్లు పంపబడినవి దానితో లక్షలాది ఎకరాలను కొన్న కవులుదారుల హక్కులు పోతాయని భయపడ్డారు అమ్మిన పెద్ద భూస్వాములు ఎక్కువ డబ్బు ఇవ్వాలని వత్తిడి చేయడం మొదలుపెట్టారు వారికి తక్కువ రుణాలు కాని లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకుల ద్వారా అప్పులు కాని ఇవ్వడం సాధ్యంకాక పోయింది ఆ sales అన్నింటిని validate చేస్తామని చాలాసార్లు ప్రభుత్వం వాగ్దానం చేసినది చట్టం సవరణకు ఒక బిల్లును శాసనసభముందు కూడా పెట్టారు దానికి objections ఉన్నాయని redraft చేస్తామని అన్నారు ఇంతవరకు validation రూపంలో ఈ సమస్యను పరిష్కారం చేయలేదు ఇది తెలంగాణా గ్రామాలలో లక్షలాది ప్రజలకు సంబంధించిన సమస్య పరిస్థితులు చాలా తీవ్రంగా ఉన్నాయి భూస్వాములు ఎక్కువ డబ్బు వసూలు చేయటానికి లేకపోతే వారిని తొలగించడానికీ ప్రయత్నాలు జరుగుతున్నాయి ఇప్పుడైనా బిల్లు తీసుకువచ్చి validate చేయడానికి ఆలోచించాలని కోరుతున్నాను

* శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - అధ్యక్షా భారతదేశం మొత్తంలోనికి హైదరాబాద్ టెనన్సీ చట్టానికి ప్రముఖమైన స్థానం ఉంది అదే ప్లానింగ్ కమిషనుకు కూడా నాయకత్వం ఇచ్చి నడపడానికి ఆధారమైనది అందుకు మన మందరము హర్షించాము - తమరు కూడ ఆంధ్ర ప్రదేశ్‌లో ఇంత రెవల్యూషనరీగా ఉన్న బిల్లు లేదు కనుక తెలంగాణాలో మాదిరిగనే బిల్లును ఆంధ్రలో తీసుకువచ్చి భూస్వామ్య విధానం రూపుమాపడానికి అవకాశం ఉంటుందని ఆంధ్ర రైతాంగం విశాలాంధ్ర నిర్మాణాన్ని హర్షించింది అందువల్ల, ఇతర కారణాలతోను ఆనందంతో విశాలాంధ్రలో చేరాము

ఈ బిల్లు అమలు జరిగింది దీనిని మార్చుచేయడానికి ప్రయత్నాలు జరిగాయి ఈ బిల్లు ఏ క్యాబినెట్‌లో తయారైనదో ఆ క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్నవారికి దానిని uphold చేయవలసిన moral responsibility ఉంది కొన్నాళ్లు మంత్రిగా ఉన్న వారే మంత్రి పదవినుంచి తప్పుకున్న తరువాత చట్టంలోని లోపాలను పెదకడానికి ప్రయత్నం చేయడం డెమాక్రసీలో ఉండవలసిన moral responsibility కి వ్యతిరేక మని నా అభిప్రాయం ఆనాడు కాబినెట్‌లో మంత్రులుగా ఉన్నవారు హైకోర్టుకు వెళ్ళి రాష్ట్రపతి అనుజ్ఞ లేదు కనుక చెల్లదు అని వాదించి ఆ పాయింటు మీద కొట్టి పారేయించడం constitutional గాను professional గాను correct కావచ్చును కాని democratic sentiment ప్రకారం మంచిదికాదని మనవిచేస్తున్నాను జరిగిపోయినదానికి ఒక విధమైన moral responsibility మనకు ఉన్నపుడు —

మిష్టర్ స్పీకర్ ఎమైతేనేమి కొట్టేసారుకదా? వారిమాట వీరిమాట ఎందకు ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేను మనవిచేసేది ఏమిటంటే — ఈ కాబినెట్‌లోని వారు ఇందులో ఎమైనా లోపాలుంటే కాంగ్రెసు పార్టీ వారైనా మిగతా పార్టీవారైనా ఏ reservations మనస్సులోలేకుండా ప్రభుత్వ దృష్టికి తీసుకు రావలసి ఉంటుంది ఆలస్యమైనా ఈ బిల్లు తీసుకువచ్చినందుకు అభినందిస్తున్నాను ప్రసాద్‌గారు కానరపాణిల విషయం చెప్పారు మొన్ననే మేము అమెండ్‌మెంటు ఇచ్చాము రీజనియల్ కమిటీవారు అంగీకరించిన దానిలో ఉందని చెబుతున్నారు అందరకు సంతోషం మనస్సులో ఎటువంటి రిజర్వేషన్సు లేకుండా దానిని అమలు చేయవలసి ఉంటుంది స్వాధీనంలో ఉన్నవారి నెవరిని తొలగించకుండా చూడాలి కొన్ని చోట్ల తొలగించినట్లు వ్యాజ్యాలు వేసారు రివెన్యూ అప్పీల్సు ఆలోచిస్తూంటే హైకోర్టుకు అపీల్సు వెళ్ళాయి దీనిని యథాశక్తిగా అమలుచేయాలని కోరుతున్నాను రాజ గోపాల నాయుడుగారు —

మిస్టర్ స్పీకర్ ఆయన కో ఆపరేటివ్ ఫార్మింగ్ తీసివేయాలన్నారు ఒప్పుకుంటారా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఈబిల్లు ఆదర్శప్రాయం అన్నానంటే అదీ పోయింది

మిష్టర్ స్పీకర్ ఆయన specific గా ఉన్న నిర్బంధాలున్నా ఒప్పుకుంటున్నారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య వలుగురి జీవితాలకు కట్టుబడి ఉండే ప్రజాస్వామిక విధానాన్ని ఎప్పుడు కోరుకామో ఎక్కువ మంది క్షేమంకోసం కొంత మందిని restrict చేయక తప్పదు

***శ్రీ జె అనందరావు** అధ్యక్షా కొంత అలస్యమైనా కవులుదారులను రక్షించాలనే ఉద్దేశంతో ఆర్డినెన్సును ఇపుడు దాని బదులుగా బిల్లును తీసుకువచ్చారు అందుకు అభినందిస్తున్నాను హైకోర్టు తెలంగాణా సెనస్సీ యాక్టుకు సంబంధించి ఒక తీర్పు ఇవ్వడం వల్ల రక్షిత కవులుదారులకు అన్యాయం జరిగింది ఈ చట్టం ప్రకారం 1950 లో కబ్జాలో ఉన్న కవులుదారులు అందరిని రక్షిత కవులుదారులుగా declare చేశాము కాని సరిగా కవుళ్లు వ్రాసుకోక పోవడంవల్ల జమీందారుల వత్తిడి వల్ల కొన్ని అన్యాయాలు జరిగి కవులుదారులు భూములనుంచి దూరంకావడం జరిగింది అందులోని ఉచితానుచితాలు కనుక్కోడానికి అప్పుడు మంత్రిగా వున్న రంగా రెడ్డిగారు తహసిల్దారుతోను non-official members తోను కవులు కమిషన్స్‌ను ఏర్పాటు చేసారు కనులు కమిషన్‌వారు spot inspection చేసి వాస్తవంగా కవులుదారుల కబ్జాలో ఉన్నట్లు నమోదు చేయనప్పటికి కొన్ని సందర్భాలలో సిఫార్సు చేయడం జరిగింది ఎన్ని సంవత్సరాలలో జరిగిందనేది వేరుమాట Non-officials, తహసిల్దారులు సంవత్సరం రెండు సంవత్సరాల తరబడి ఆలోచించి నిర్ణయాలు ఇస్తే కలెక్టర్లు ఇతర అధికారులు వాటిని మన్నిస్తూ వచ్చారు ఆ కారణంచేత రక్షిత కవులుదారులకు న్యాయం జరిగింది కాని కవులు కమిషన్ చెల్లదని హైకోర్టు నిర్ణయం చేయంతో చాలామంది తొలగించబడడం చాల ఘోరమైన అన్యాయం జరిగింది దీనిని దృష్టిలోకెత్తి మంత్రిగారు దీన్ని సరిచేసి సవరణ అన్యాయము జరగకుండా చూస్తామని అన్నారు మూడు సంవత్సరాలనుండి ఏమీ చేయకుండా ఇప్పుడు బిల్లు తీసుకువచ్చారు మూడు సంవత్సరాల క్రితం న్యాయంగా ఉండవలసినవారు బేదఖలైపోయి దురాక్రమణ చేసినవారు కబ్జాలో ఉన్నారు రివెన్యూ మంత్రిగారు సరియైన ఆర్డర్లు పంపి మూడు సంవత్సరాలుగా న్యాయంగా కబ్జాలో ఉన్నాడా హైకోర్టు తీర్పు ఆధారంగా దురాక్రమణ చేసినాడా అనేది చూసి దురాక్రమణ చేసినట్లయితే వెంటనే సవరణ కవులుదారుకు స్వాధీనం చేసేటట్లు చూడవలసి ఉంటుందని కోరుతున్నాను

***శ్రీ కె వి రంగారెడ్డి** కో ఆపరేటివు సొసైటీలను గురించి ఉన్న సెక్షన్లు తీసివేయాలనే సవరణను నేను వ్యతిరేకిస్తున్నాను ఇది డెమోక్రాటిక్ పద్ధతిగానే ఉంది మూడింటిలో రెండంతలు మంది అంగీకరిస్తే చేయవలసి ఉన్నది కాని తక్కువ అంగీకరిస్తే చేసే అవకాశం అందులో లేదు కనుక వగముకంకు ఒకరు ఎక్కువ అంగీకరించినప్పటికీ ఆ అభిప్రాయాన్ని డెమోక్రాటిక్ పద్ధతి ప్రకారం అంగీకరించవలసి ఉంటుంది వారు చెప్పినదాంట్లో తత్వం లేదు రెండవది కో ఆపరేటివు

పాసైటీలను గురించి చేరే చట్టం వస్తుంది అప్పుడు యిది రిపీల్ అయిపోతుంది రెండవది రెండు ప్రాంతాలకు సంబంధించిన బిల్లు జాయింటు సెలెక్టు కమిటీలో ఉంది అది చట్టం అయితేనే యీ బిల్లు కేన్సిల్ అవుతుంది కనుక ఈ సవరణ అనవసరమని మనవి చేస్తున్నాను Transfers ను validate చేయవలెనని శ్రీ ప్రసాద్ గారు సెలవిచ్చినారు దానికొరకు Validation Bill వస్తుంది నిన్న వివరాలు మనవి చేశాను ముందు ఏ బిల్లు తెచ్చినారో దానివల్ల transfers validate కావు అని కాననసభ నుంచి తిరిగి తీసుకుని validate అయేందుకు కొత్త బిల్లు సిద్ధంచేసినాము నిన్న వివరాలు మనవి చేశాను ఇప్పుడు ఈ బిల్లు ఏ మాత్రం మార్పు లేకుండా ఉన్నదిఉన్నట్టుగా అంగీకరించాలి వారి సవరణ ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను

Mr Speaker The question is

"That the Andhra Pradesh (Telangana Area)Tenancy and Agricultural Lands (Validation) Bill, 1961, as reported by the Regional Committee, be read a second time '

The motion was adopted

CLAUSE 2

**Sri P Rajagopala Naidu* Mr Speaker Sir, I beg to move

"Add the following as new Clause 7

"7 Delete Chapter VIII Co operative Farms (Sections 66 to 86)

Mr Speaker Amendment moved

శ్రీ పి రాజగోపాలనాయుడు "Chapter VII తీసివేయ వలసిందని కోరుతున్నాను

మరొక బిల్లు ఎదో ఉంది అదివస్తే యిది రద్దయిపోతుంది అనేంతవరకు అంగీకరించాము అయితే దానికొక rider పెట్టినారు శ్రీ గోపాలకృష్ణయ్యగారు ఒక ఆర్గ్యుమెంటు తెచ్చినారు ప్రక్కనున్న సోదరీమణి ఒక ఆర్గ్యుమెంటు తెచ్చింది

ఆ వాదన ఏమిటంటే ప్రజాస్వామ్యంలో ఎక్కువమంది ఒప్పుకుంటే తక్కువ మందిని నిర్బంధించ వలసినదే నన్నారు ఒక గ్రామంలో 100 మంది ఉన్నారు 75 మంది ఒప్పు కొన్నారు కనుక 25 మంది ఒప్పుకుని తీరవలసిందే అదే Co operative farming అంటే చెప్పండి అదే వారిఉద్దేశ్యమైతే తప్పనిసరిగా ఎదిరించ వలసినదే

మిస్టర్ స్పీకర్ ఎదిరించండి ఎలక్షన్లలో

